క్లుప్తంగా

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు



గోపాల్‌పేట: తాడిపర్తి, గోపాల్‌పేటలో పోలీసులు సోమవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

వీపనగండ్ల: ఎన్నికల నియమావళిని అనుసరించి ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల కోసం మండలంలోని ప్రజలు సహకరించాలని ఎస్ఐ రవిప్రకాశ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురం, కమాలోద్దీన్‌పూర్ గ్రామాల్లో సోమవారం ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. త్వరలో ఎన్నికలు జరగనున్నందున ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటుగా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గాను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు గ్రామాల్లో కూడ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్ తెలిపారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట రూరల్: మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల పట్టణంలో ఈనెల 26, 27 తేదీల్లో గౌడ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 19వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో కొత్తకోటలోని గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పథకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన 1,200 మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా తమ అకాడమీకి చెందిన 30మంది విద్యార్థులు కుమితే విభాగంలో పాల్గొని బంగారు, వెండి పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులకు నిర్వాహకులు అశ్వక్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఎండీ జాఫర్, సాధిక్, హరీష్ యాదవ్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రాన్ని పరాయి చేతిలో పెట్టొద్దు



సాక్షి, నెట్‌వర్క్: కొట్లాడి సాధించుకున్న రాష్ట్ర అభివృద్ధి బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. అమరచింత మండలంలో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ చుక్క మాలతి, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, జెడ్పీటీసీ మార్క సరోజ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ఎస్ఏ రాజు, రమేష్ ముదిరాజ్, రాజేందర్ సింగ్, నరసింహులు గౌడ్, భూషణంగౌడ్, చుక్క ఆశిరెడ్డి, జింక రవి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి

గోపాల్‌పేట: కరెంటు షాక్ తగిలి మూడు గేదెలు మృతి చెందిన ఘటన మండల కేంద్రానికి సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాల మేరకు.. గోపాల్‌పేట ఈదమ్మగడ్డకు చెందిన చంద్రయ్య కుమారుడు దేవయ్యకు చెందిన మూడు గేదెలు శివారులోని పొలంలో మేత మేస్తున్నాయి. అనుకోకుండా కరెంటు వైరు తెగి గేదెలపై పడింది. దీంతో మూడు గేదెలు మరిణించాయి. విషయం తెలుసుకున్న వెటర్నరీ డాక్టర్ ఉదయ్ కుమార్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. రూ.రెండున్నర లక్షలు నష్టపోయానని, ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు కోరాడు.

శివపార్వతుల పల్లకీసేవ



ఉండవెల్లి: కార్తీక సోమవారం పౌర్ణమి కావడంతో మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో శివ పార్వతి విగ్రహాలను పల్లకీ సేవ నిర్వహించారు. దీపాలను శివలింగం ఆకారంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఆంజనేయ శర్మ, ధర్మకర్త దామోదర్‌రెడ్డి, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపుతోనే అభివృద్ధి



సూరాయపల్లిలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మంత్రికి మద్దతుగా నినాదాలు చేస్తున్న మహిళలు



ఖిల్లాఘనపురంలో మాట్లాడుతున్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి

ఖిల్లాఘనపురం: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖిల్లాఘనపురం మండలంలోని కోతులకుంట తండా, సూరాయపల్లి గ్రామాల్లో మంత్రి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖిల్లాఘనపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. మండలంలో సాగునీరు అందించడంతో ధాన్యపు రాసులు అన్ని గ్రామాలు కళకళలాడుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులు చేప్పే మాయమాటలు వింటే కన్నీరు తప్పదన్నారు. ఖిల్లాఘనపురంలో అయ్యప్పస్వాములు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీనునాయక్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: రాజకీయ లబ్ధి తప్ప కాంగ్రెస్ పార్టీకి ఏమీ పట్టదని, నాడు తెలంగాణను ఎండబెట్టి సర్వనాశనం చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి మున్సిపాలిటీలోని నర్సింగాయిపల్లి, నాగవరంతో పాటు పలు కాలనీల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగాయిపల్లి వనపర్తికి బంగారు తునక అని.. పాత పట్టణం అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మాతా శిశు సంరక్షణ కేంద్రం, పీజీ కళాశాల ఇక్కడ ఏర్పాటు చేశానని, త్వరలో ఆర్డీఓ కార్యాలయం సైతం ఇక్కడ ఏర్పాటు కానున్నది. వనపర్తి జిల్లా కేంద్రంగా మారడంతో అనేక ప్రైవేట్ సంస్థలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తుండడంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలోనే తొలిసారి రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి రైతులకు అండగా నిలుస్తున్నారు.

ఖిల్లాఘనపురం: ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పర్వతాపురం, ఖిల్లాఘనపురం గ్రామాల్లో పర్యటించిన ఆయన ఖిల్లాఘనపురం సర్పంచ్ వెంకటరమణ ఇంట్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొత్తగా ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శేషాచార్యులు, సర్పంచు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



ఊట్కూర్ మండలం అమీన్‌పూర్‌లో మాట్లాడుతున్న వాకిటి శ్రీహరి

మక్తల్/మాగనూర్/ఊట్కూరు: నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించాలని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి కోరారు. సోమవారం సర్పంచ్ కల్పన, ఉప సర్పంచ్ వడ్డేపల్లి రాములు, వార్డు మెంబర్లు కలిసి కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం నిర్వహించిన ఊరేగింపులో ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. నర్వ మండల కేంద్రంలో వాకిటి లలిత ప్రచారం చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, హన్మంతు, చంద్రకాంత్‌గౌడ్, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పంటపొలాలకు సంగంబండ నీరు అందిస్తా

మాగనూర్ మండలంలోని ఏడు గ్రామాలకు సంగంబండ రిజయర్వాయర్ నీరు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని పర్మన్‌దొడ్డిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లు పాలించిన నేటికి పర్మన్‌దొడ్డికి కనీసం బీటి రోడ్డు వేయలేదన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతా

మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనను ఎమ్మెల్యేగా గెలిపంచాలని ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. ఊట్కూర్ మండలంలోని తిప్పరాసిపల్లి, బాపూర్, వల్లంపల్లి, పగిడిమారి, అమీన్‌పూర్, ఓబులాపూర్ తదితర గ్రామాలలో ప్రచారం చేపట్టారు. బిజ్వార్ చెందిన దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకుడు నాగేష్ గౌడ్, బీఆర్‌ఎస్ చెందిన శివశంకర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



బాండ్ పేపర్‌పై సంతకం చేస్తున్న వాకిటి శ్రీహరి

బాండ్ పేపర్‌పై హామీ

మక్తల్‌లో పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా గ్యారంటీలను అమలు చేస్తామని ఆలయంలో బాండ్ పేపర్‌పై సంతకం చేశారు.

అమరచింత: దేశంలోని ప్రజలకు శాంతియుత వాతావరణం కల్పిస్తూ.. వారి అభివృద్ధికి బాసటగా ఉన్న లౌకిక పార్టీలకే ఓటువేసి గెలిపించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, కర్నూల్ మాజీ ఎమ్మెల్యే గఫూర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి సీపీఎం ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, మండల కార్యదర్శి జీఎస్ గోపి, రాజు, ఆర్ఎన్ రమేష్, వెంకటేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక పూజలు



అమరచింత: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని శివాలయం, భక్త మార్కండేయ ఆలయాల్లో సోమవారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలను నిర్వహించారు.

కోటిలింగాల ప్రతిష్టోత్సవం ప్రారంభం



కానాయపల్లి దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



బుద్దారం గండి ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో గల శ్రీదత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కోటి లింగాల ప్రతిష్ఠోత్సవ కార్యక్రమాన్ని శివకోటి యంత్రాల ద్వారా కార్తీక సోమవారం వైభవంగా ప్రారంభించారు. మొదటి రోజు 20వేల శివకోటి యంత్రాల ద్వారా కోటిలింగాల ప్రతిష్ఠించాలనే సంకల్పంతో రోజుకు వెయ్యి మంది భక్తుల చొప్పున ఒక్కొక్కరికి 20యంత్రాల ద్వారా పదకొండు వేల లింగాలు ప్రతిష్ఠించే విధంగా ఏర్పాటు చేశామని ఆలయ నిర్వాహకులు శేఖరయ్య తెలిపారు. రుద్రహోమం అనంతరం 20 శివకోటి యంత్రాలకు రుద్రాభిషేకం చేసి భక్తులతో ప్రతిష్ఠించారు. కోటింగాల ప్రతిష్ఠోత్సవం 15రోజుల పాటు ఉంటుందని, భక్తులు పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులకావాలని నిర్వాహకులు కోరారు.

దేవాలయల్లో ప్రత్యేక పూజలు

వీపనగండ్ల: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గోపాల్‌పేట: ఉమ్మడి గోపాల్‌పేట మండలంలోని ఆలయాలు సోమవారం కార్తీక పౌర్ణమి, సోమవారం కావడంతో కిటకిటలాడాయి. గోపాల్‌పేట మండల కేంద్రంలోని శివాలయం, బుద్దారంలోని గండి ఆంజనేయస్వామి ఆలయంతో పాటు ఉమ్మడి మండలంలోని వివిధ ఆలయాల్లో భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేయడంతో పాటు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

మోసపూరిత హామీలు నమ్మొద్దు



నర్వలో జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్న ఊట్కూర్ మండల నాయకులు

ఆత్మకూర్: మోసపూరిత హామీలు ఇచ్చిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నమ్మొద్దని, అభివృద్ధేని సంకల్పించే బీజేపీకి మద్దతు తెలపాలని బీజేపీ మక్తల్ నియోజకవర్గ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్ణాటక రాష్ట్రం కోలార్ ఎంపీ మునిస్వామి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్యతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిట్టెం అభివృద్ధిని తిరోగమం పట్టించారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అమలు చేయలేని హామీలతో కర్ణాటకలో గద్దెనెక్కి ప్రజలకు తిప్పలు పెడుతుందని ఆరోపించారు.

సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యం

సబ్బండ వర్గాల అభ్యునతే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. ఈనెల 30న జరిగే అసెం ఎన్నికల్లో అధికార బీఆర్‌ఎస్‌కు, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని, నియోజకవర్గ అభివృద్ధికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అజ్జపాగ లక్ష్మణ్, ఉట్కూర్ భాస్కర్, అశ్విన్‌కుమార్, మహేశ్వరి, నాగలక్ష్మి, భార్గవి, రేచింతల శ్రీను, నాగేందర్‌రెడ్డి, చిన్ననర్సింహ, గాడిశేషు, రఘు, బాలకృష్ణ, వెంకట్రాములు, రాము, అశోక్, యశ్వంత్, సమద్, ఆదర్శ్, కిషోర్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

నర్వ: మక్తల్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేరని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్వలోని ఆయన స్వగృహంలో ఊట్కూర్ మండలంలోని కొల్లూర్, మందిపల్, బిజ్వార్, పులిమామిడి గ్రామాల నుంచి 100 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.



ఆత్మకూర్‌లో మాట్లాడుతున్న జలంధర్‌రెడ్డి, ఎంపీ మునిస్వామి, కొండయ్య

నర్వ: మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు మంగళహారతులతో, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ నర్వ అభివృద్ధిలో భాగంగా కస్తూర్బా గురుకుల పాఠశాల ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలం ఇవ్వడంతోనే నేడు వందల మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారన్నారు. కొత్తపల్లి, లక్కర్‌దొడ్డి, జక్కన్నపల్లి గ్రామాలకు తన సొంత ఖర్చులతో రోడ్డు వేశానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఉప సర్పంచు నర్సింహారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు అయ్యన్న, పెద్దింటి ఆంజనేయులు, కుర్వ సత్యం, శశిధర్‌రెడ్డి, గంగాధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల బైక్ ర్యాలీ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో నిరుద్యోగ బైక్ ర్యాలీని ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మరోసారి అవకాశం ఇవ్వండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట రూరల్/అడ్డాకుల/మదనాపురం: ఆశీర్వదించి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం వడ్డెవాట, చర్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు మూడోసారి కూడా ఆశీర్వదించాలన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని సీఎంగా చేయాలన్నారు. జెడ్పీవైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సర్పంచ్ సంధ్య నాయకులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, భీంరెడ్డి, బాలమణెమ్మ తదితరులు ఉన్నారు. మూసాపేటకు చెందిన డీసీఎం అసోసియేషన్, రజక సంఘం తదితరులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. చక్రాపూర్ కాంగ్రెస్ నాయకులు ఆల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, కొండయ్య, జమీర్, రవీందర్‌గౌడ్, మదీనా ఆబిద్, రాజేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ఎంపీపీ పద్మావతి, మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు జయంతమ్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆలవెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం చిన్నచింతకుంట మండలంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆల సతీమణి మంజుల ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి



ఎల్లూరులో ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం కొల్లాపూర్‌లోని మహెబూబ్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమావేశానికి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్ల అమలు ప్రక్రియకు ఎక్కడా విఘాతం కలగకుండా కేసీఆర్ చూశారన్నారు. మతపరమైన రిజర్వేషన్లు ఎత్తివేయాలని బీజేపీ ఎన్ని కుట్రలు చేశారని మండిపడ్డారు. కొల్లాపూర్‌లో తాను సొంతంగా ముస్లాంల కోసం ఖాదర్‌పాష దర్గా వద్ద షెడ్డు నిర్మించానని, ప్రభుత్వ నిధులతో ఈద్గా విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులు చేయించానన్నారు. సమావేశంలో మతీన్, జాఫర్, రుక్మద్దీన్, అహ్మద్‌ఘోరీ, ఖాజా, ఫయాజ్, కలీమ్, సలీమ్, ఎల్ఐసీ పాషతో పాటు పలువురు ఉన్నారు.

కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ ప్రచారం

కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు, చింతలపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. కారు గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. పట్టణంలో ఎంపీ రాములు, రంగినేని అభిలాష్‌రావు, కురువ విజయ్ బీరం హర్షవర్ధన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

జూపల్లిని గెలిపిస్తే ఆగం

ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావును గెలిపిస్తే కొల్లాపూర్ ఆగమైతదని మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నేత రంగినేని అభిలాష్‌రావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ జనార్దన్‌గౌడుతో పాటు పలువురు, మాందాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండల కేంద్రంలో రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య నాయుడు, ప్రసాద్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

కేఎల్ఐ ప్రాజెక్టు డయాను 9 నుంచి 7 కు తగ్గించి రైతాంగానికి జూపల్లి అన్యాయం చేశారని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టు డిజైన్లలో మార్పులు చేయించి కొల్లాపూర్ రైతాంగానికి కష్టాల పాల్జేశారన్నారు. సమావేశంలో పోతుల వెంకటేశ్వర్లు, బాబురెడ్డి, కలీమ్, దర్వేష్ తదితరులున్నారు.

కొల్లాపూర్ రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రైతులకు యాసంగి సాగులో ఆసరాగా ఉంగే రైతుబంధును కాంగ్రెస్ నాయకులు నిలిచేలా చేశారని, కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావుకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తాళ్ల నరసింహాపురం, ఎల్లూరు గ్రామాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కోడేరు: ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి అయిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ అభివృద్ధి చెందాలంటే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యాపచెట్టు లాలు, ఆది కొమ్ము దానయ్య, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు బాచారంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రైతు సమన్వయ మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేసేందుకు ఎన్నికల కమిషన్‌తో అనుమతులు తెచ్చుకుంటే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మశన్న, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ నర్సింహా, రాజశేఖర్, కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

కల్వకుర్తి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 28న సాయంత్రం 5 గంటలకు అన్ని పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు, మైక్ అనౌన్స్‌మెంట్లు నిలిపివేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ సోమవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీజేపీతోనే రాష్ట్రం సుభిక్షం



కోడేరులో ప్రచారంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు

కొల్లాపూర్/కోడేరు: బీజేపీతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కొల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. సోమవారం కొల్లాపూర్, ఎల్లూరు గ్రామాల్లో ప్రచార ర్యాలీల్లో ఆయన పాల్గొన్నారు. బీజేపీని గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాల గూర్చి వివరించారు. కొల్లాపూర్‌కు 167కే జాతీయ రహదారి తీసుకొచ్చానన్నారు. ఎమ్మెల్యేగా ఆదరిస్తే కొల్లాపూర్‌కు రైల్వేలైన్, పారిశ్రామిక జోన్ తీసుకొస్తానన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. కోడేరు మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే పరిశ్రమలు ఏర్పాటు చేసిన నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు పుల్లయ్య, రఘు, బాలపీరు, మంగళి శేఖర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.